శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# కన్నులపండుగగా పోలంపాడు శ్రీ పోలేరమ్మతల్లి తిరుణాళ్లు



**కలిగిరి, ఆగష్టు21, ప్రభాతవార్త;** అమ్మలకే అమ్మ శ్రీపోలంపాడు పోలేరమ్మ, కొండా గ్రామాలను తమ చల్లని దీవెనలతో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న తల్లి. అలాంటిచల్లని తల్లి తిరుణాళ్లు కలిగిరి మండలం పోలంపాడులో ఆదివారం ప్రారంభమై 5రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పోలంపాడులో వెలసిన గ్రామదేవత శ్రీపోలేరమ్మకొండా 9గ్రామాలను కాపాడుతుంది. మండలంలోని పోలంపాడు, వీరారడ్డి పాళెం, పెద్దకొండూరు, అయ్యపరెడ్డిపాళెంతదితర గ్రామాలకు పోలంపాడు పోలేరమ్మ ఇలవేల్పు ఆతల్లి మహిమలు తెలిసిన జిల్లాలోని అనేక ప్రాంతాలనండి బక్తులు ఇక్కడికి వచ్చి ప్రతిసంవత్సరం మొక్కులు చెల్లించుకుంటుంటారు. కోరెన కోర్కెలు తీర్చే కొండంత దేవరతల్లి తిరుణాళ్లకు భక్తులు విరివిగా తరలివస్తారు. మొదటిరోజు పట్టింటినుండి మొదలౌతున్న అమ్మవారిపూజలు 5రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ప్రతిరోజూ పుట్టింటినుండి మొదలై అన్ని గ్రామాల్లోఊరేగింపులు, ఉత్సవాలు జరుగు తా యి. 5రోజులపాటు ప్రత్యేకపూజలు, ప్రత్యేకఅలంకరణలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు. గురువారం సాయంత్రం 3గంటలనుండి బండలాగుడు, బండ్లు తిరుగుట, సుడిఆను తిరుగుట, మొక్కులుతీర్చుకోవడంతో తిరుణాళ్లు ము గుస్తాయని ఆలయ పెద్దలు తెలిపారు.

# చిన శేష వాహనంపై వెంకయ్య స్వామి భక్తులకు దర్శనం



**వెంకటాచలం ఆగస్టు 21 ప్రభాతవార్త** గోల గమూడి భగవాన్ వెంకయ్య స్వామి 40వ ఆరాధాన మహోత్సవాలు భాగంగా నాలు గోవ రోజు ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. వేకువ జామ నుంచి స్వా మి వారిని నిత్య పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు వెంకయ్య స్వామిని చిన శేషవాహన సేవపై ఉంచి ప్రత్యేక పూ జలు నిర్వహించి గ్రామోత్సవమును మే ళా, తాళాలు, మహిళలు కోలాటాలు నడమ ఉత్సహమును నిర్వహించారు. దారి పోడు పునా మహిళలు వెంకయ్య స్వామికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా సిహెచ్.శ్రీదర్, నెల్లూరు, నరసింహరావు, సౌత్‌రాజు పాళెం, సుబ్బరాజు, కల్లూరు రాజు పాళెం, దీ లీఫ్‌కూమర్‌రెడ్డి, నెల్లూరు,, వ్యవహరించారు. మద్యాహ్నం అన్నదాన ఏర్పాటు చేశారు. రెండు సంవత్స రాలుగా ఆరాదాన ఉత్సవాలు నిర్వహించకపోవడంతో ఈఏడాది ఆదిక సంఖ్యలో భక్తులు గోలగమూడి చేరు కోని వెంకయ్య స్వామిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. మెదటి దేవాలయం వద్ద ఈవో బాల సుబ్రమ్మణ్యం దంపతులు పూజలు నిర్వహించారు. రాత్రి గయపాఖ్యానం (వార్‌సీను) సత్యహరిచంద్ర, శ్రీరామంజనేయ యద్దం, నాటకం నిర్వహించారు. రాత్రి 9 గంటలకు వెంకయ్యస్వామిని గజ వాహన సేవపై భక్తులకు గ్రామంలో వైభవంగా ఉత్సవము నిర్వహించారు. రాత్రి ఉత్సవమునరు డి.వి నాయడు, ఉబ య కర్తలుగా, వ్యవహరించారు.

**ఆరాదాన ఉత్సవాలు నేడు** ఆరాదాన ఉత్సవాలు నేడు ఉదయం అశ్వ వాహన సేవ, రాత్రి పెద శేష వాహన సేవను నిర్వహించానున్నారు. ఉభయ కర్తలుగా సిహెచ్ వేమూరి కిషోర్‌కూమర్, అరుణలత, నెల్లూరు, గుదె శ్రీదర్ అరుణమ్మ నావూరిపల్లి, రాత్రి సేవకు ఈదూరు రామమోహన్‌రెడ్డి, సుప్రియ ఈదూరు రామ్ ప్రదీప్‌రెడ్డి, లక్ష్మీ శర్వాణి వ్యవహరించునున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం



**నెల్లూరుటౌన్, ఆగష్టు 21 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని చారిత్రాత్మక విఆర్. కళాశాలలో 1970-79 సంవ త్సరాల మధ్య డిగ్రీ చదివిన విద్యార్ధినీ, విద్యార్థుల ఆద్వర్యంలో ఆగష్టు 28న జరగనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ముఖ్య సమన్వయకర్త సూరపనేని విద్యాసాగర్ పిలుపు నిచ్చారు. నెల్లూరు నగరంలోని డిఆర్. ఉత్తమ హోటల్లో ఆదివారం ఆయన సహచరులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసంధర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ 1970-79 విద్యా సంవత్సర కాలంలో బి.ఏ, బిఎస్సీ, బికాం, కోర్సులు చదివి వారి జీవితాలలో వివిద స్థాయిలలో స్దిరపడి చాలా కాలం తర్వాత అందరూ కలుసుకుని ఆనాటి చిలిపి, తీపి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకుని, ఆనందించేందుకు ఈఆత్మీయ సమ్మేళనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈసంధర్భంగా అప్పటి విద్యాసంవత్సర కాలంలో విద్యాబోధన చేసిన గురువులను సన్మానించడం జరుగుతుందని విద్యాసాగర్ తెలిపారు. ఈసమావేశంలో విఆర్. కళాశాలలోనే చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకున్న ప్రముఖులు కూడా ఈఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. కరోనా మహమ్మారి భారిన పడి అకాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు కూడా రాలేని పరిస్థితులలో అంకిత భావంతో అంత్యక్రియలు నిర్వహించి, మానవత్వాన్ని చాటుకున్న కాటి కాపురులను కూడా ఈసమావేశాన్కిఇ పిలిపించి ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. మీడియా ద్వారా తాము ఇచ్చిన పిలుపు మేరకు పూర్వ విద్యార్థుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఈసమ్మేళనానికి ప్రవేశ రిజిస్ట్రేషన్ స్వీకరించడం లేదని ఓ ప్రశన్నకు విద్యాసాగర్ సమాధానం ఇచ్చారు. ఆతీ మ్రయ సమ్మేళనానికి వచ్చే తమ పూర్వ విద్యార్థినీ, విద్యార్థులకు సాదర స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో కన్వీ నర్ యస్. విద్యాసాగర్‌తో పాటు సి. వై భాస్కర్‌రెడ్డి, ఎ. విద్యాసాగర్, జి. మురళికృష్ణ, డాక్టర్ యం. సుబ్ర హ్మణ్యం, ఎన్. కృష్ణకుమార్, యం. ప్రభాకర్‌రావు, యన్. క్రిష్ణకుమార్, జె. వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**వింజమూరు, ఆగస్ట్21, ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరంకు చెందిన వెంకటకొండారెడ్డికి మం జూరైన సిఎం సహాయనిధి చెక్కును ఆదివారం వింజమూరు సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ తన కార్యాల యంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడుతున్నా వెంటనే స్పందిస్తూ వారి శ్రేయస్సుకోసం పనిచేసే ఎమ్మెల్యే మేకపాటి చంద్రశే ఖర్‌రెడ్డే నన్నారు. అందులో భాగంగా శంఖవరంకు చెందిన వెంకటకొండారెడ్డికి అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు తనకు ఆర్థికసాయం అందించాలనే ఉద్దేశంతో త్వరితగతిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 90వేల రూపాయలు ఆర్థికసాయం మంజూరు చేయించడం ఆ కుటుంబానికి కొంత ఊరటనిచ్చిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది రూపాయలను బాధితులకు అందజేసిన ఘనత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మిడదాల రాజారెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, సూరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో తేలియాడుతున్న గుర్తుతెలియని మృతదేహం

**వింజమూరు, ఆగస్ట్21, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కలవారిపాళెంలోని నేల బావిలో గుర్తుతెలియని యువకుని మృతదేహం తేలియాడుతూ ఆదివారం అటుగా వెళుతువారి కంట పడింది. దాంతో వింజమూరు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ జంపానికుమార్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్ళి మృతదేహాన్ని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

# కృష్ణస్వామి ముదిరాజ్‌కు నివాళి



**నెల్లూరుటౌన్, ఆగష్టు 21 ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు, హైదరాబాద్ నగర మాజీ మేయర్, స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 129వ జయంతి సంధర్బంగా నెల్లూరు నగరంలోని పొగతోట కె. ఎస్. ఆర్ కాంప్లెక్స్ నందు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కనకట్ల రఘురాం ముదిరాజ్ ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కనకట్ల రఘురాం ముదిరాజ్ మాట్లాడుతూ నిజాం పాలనల ఓ కులసంఘాలు ఏర్పాటు చేసేదానికి ఆంక్షలు విధించిన నేపథ్యంలో గుండై ధైర్యంతో నిజాం పాలకులను ఎదిరించి ముదిరాజ్ మహాసభను స్థాపించి, ముదిరాజ్ కులస్థులకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్ నగర మేయర్‌గా ఎన్నికకావడం, పేదలు నివసిస్తున్న కాలనీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ అన్నారు. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు కృష్ణస్వామిముదిరాజ్ చేసిన సేవలకు ప్రశంసించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ, నాయకులు నీలి నాగేశ్వరరావు, కుంట సాయిరాం, ఈగ సురేష్, హజరత్ ముదిరాజ్, కనకట్ల గోపాల్, వెంకయ్య, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్‌కు అంతరాయం

**నెల్లూరు ఆగష్టు 21 ప్రభాతవార్త-హరనాధపురం** ఎంజి నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని సరస్వతి నగర్‌లో నూతన ఇండోర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్న కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నేడు, రేపు విద్యుత సరఫరాను నిలిపివే స్తున్నామని వెస్ట్-1 ఏఈ ఆపరేషన్స్ సింగిరి లక్ష్మీభాయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి సరస్వతి నగర్ ఫీడర్‌లో సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు ఉదయం 9గంటలనుండి మద్యాహ్నం 1గంటల వరకు సరస్వతినగర్, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు ముందుస్తు జాగ్రత్తలు తీసుకుని సహకరించాలని ఆమె తన ప్రకటనలో కోరారు.

# సమస్యల్ని స్పాట్‌లో పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**సంగం ఆగష్టు 21 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో ని బిట్-1లో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధికారులతో, సచివాలయ సిబ్బందితో ప్రజలతో సమస్యలపై సమీక్షిం చారు. ప్రజలు సమస్యలు అడిగిన వెంటనే ఆయన పరిష్కారం చూపుతున్నారు.. ఈ సందర్బంగా ఆ యన మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి గడగడపకు సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులందరికి ఆయన సంక్షేమ పదకాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అమలు కాని వారు తమ దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు తెచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. సంగం సచివాలయం-1లో ఆయన అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రతి సమస్యను ఆయన ఓపికగా విని పలు సూచనలు ఇచ్చారు. వైసిపి మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, జడ్‌పిటిసి రావూల లక్ష్మీ, రావూల ప్రసాద్‌గౌడ్ , కంతాబత్తిన రఘునాదరెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, కోట కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, కాకు మధుసూదన్‌యాదవ్ , బాల చంద్రరెడ్డి, ముడి మల్లికార్జునరెడ్డి పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జగనన్న భవన్‌కు భూమి పూజ చేసిన డిప్యూటి మేయర్ రూప్‌కుమార్

**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 21, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ఆత్మకూరు బస్టాండు సమీపం, మినీ బైపాస్ పక్కన, జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో ఆదివారం ఉదయం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ జగనన్న భవన్ పేరుతో భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రజలకు చాలా దూరంగా ఉన్నందున కార్యకర్తలకు, నగర ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఒక కార్యాలయం ఉండాలనే ఆలోచనతో కార్యకర్తల అభీష్టం మేరకు జగనన్న భవన్‌కు శంకుస్థాపన చేశానన్నారు. రానున్న రెండున్నర నెలలోనే జగనన్న భవన్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. తాను కొద్ది మందిని మాత్రమే శంకుస్థాపనకు ఆహ్వానించగా జగనన్న అభిమానులు, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, తన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్న వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వైసిపి కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా వెంటనే తనకు ఫోన్ చేస్తే పూర్తి స్థాయిలో అందు బాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవంలో జిల్లా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, వైసిపి నేతలు, కార్పొరేటర్లు, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్‌లు దామవరపు రాజశేఖర్, దార్ల వెంకటేశ్వర్లు, ఇంతియాజ్, నాయకులు, గోగుల నాగరాజు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొండసముద్రం ఆలయానికి శంఖుస్దాపన



**వలేటివారిపాలెం ఆగస్టు 21, ప్రభాతవార్త** మండలంలోని కొండసముద్రంలో ఆదివారం శ్రీ రామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి శంఖుస్దాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్దానిక శాస నసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచ్ మన్నం వెంగమ్మరమేష్‌ల ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆలయనిర్మాణానికి వేదమంత్రాల మద్య శంఖుస్దాపన చేశారు. ఈ గ్రామంలో గల పురాతన దేవాలయం శిధిలావస్దలో ఉంది. దీంతో ఈ ఆలయ స్దానంలో సుమారు రూ. 90లక్షలతో నూతన ఆలయాన్ని నిర్మించతలపెట్టారు. ఇందుకు అవసరమైన విధివిదానలు ఖరారు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో బాగంగా ఆదివారం ఆలయనిర్మాణానికి శంఖుస్దాపన కార్య క్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంగమ్మరమేష్, వైసీపీ సీనియర్ నేత మన్నం వెంకటరమేష్, ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు లక్ష్మినరసింహం, పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, ఇంటూరి హరిబాబు, చంద్రమౌళి, పొడపాటి నరసిం హంతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అల్లూరులో జిల్లా స్థాయి బైక్ మెకానికల్‌ల సమావేశం



**అల్లూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త** బైక్ మెకానిక్ వర్కర్ల జిల్లా స్థాయి సమావేశం అల్లూరు రామకృష్ణ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మాజీ శాసనస భ్యులు కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ పణికుమార్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విష్ణువర్దన్‌రెడ్డి మాట్లాడుతూ బైక్ మెకానిక్ వర్కర్స్‌లో రోజురోజుకు పోటీతత్వం నెలకొంటుందని షోరూమ్‌లో ఇచ్చే వినియోగదారులకు సర్వీసులు మీ ఆటో మెకానిక్ షెడ్‌లలో కూడా అందించి వినియోగదారుడి మన్ననలు పొందాలన్నారు. జిల్లా స్థాయిలో బైక్ మెకానికల్‌ల సమావేశం అల్లూరులో నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. అనంతరం అల్లూరు మండల బైక్ మెకానిక్ వర్కర్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా ఎరబాల కోటేశ్వరరావు, అధ్యక్షుడుగా ఎస్. కె. ఫైరోజ్, ఉపాధ్యక్షుడుగా జీలు, ట్రెజరర్‌గా ప్రదీప్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా మెకానిక్ వర్కర్స్ అధ్యక్షుడు అన్వర్, జిల్లాలోని బైక్ మెకానిక్స్ నాయకులు, అల్లూరు మండలంలోని బైక్ మెకానిక్‌లు 250 మంది పాల్గొన్నారు. ఈ సమావేశానికి తొలుత అల్లూరులో బైక్ మెకానిక్‌ల ర్యాలీ నిర్వహించారు.

# సోమశిల నీటి తరలింపుపై పరిశీలన



**వింజమూరు, ఆగస్ట్21, ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని మూడు చెరువులకు రాజవోలు నుండి సోమశిల నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా సరఫరా చేసేందుకు ఐడిసి ఎఇ దీపక్ ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల కాలువ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా వింజమూరు మండలానికి నీటిని తరలించే విషయమై ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిసలహా మేరకు కాలువను పరిశీలించామన్నారు. నీటి లభ్యత గురించి నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. వింజమూరు మండలంలోని చెరువులకు నీటిని సరఫరా చేసేందుకు వివిధ పద్ధతులను పరిశీలిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ వైసిపి కన్వీనర్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, ఐడిసి సిబ్బంది పాల్గొన్నారు.

# కేతిరెడ్డి, సురేష్‌రెడ్డిలను 24 గంటల్లో అరెస్ట్ చేయాలి !



**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త** దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహ త్యోదంతంలో కారకులైన వైసిపి నేతలు శ్రీశైలం దేవస్థానం కమిటీ సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను 24 గంటల్లో పోలీసులు అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దళితులతో చలో కావలి పిలుపు ఇ స్తామని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు యం. యస్. రాజు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ముసునూరుకు చెందిన దళిత యువకుడు కరుణాకర్ వైసిపి నేతల వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నాడని న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి నాయకత్వంలో ఆదివారం కావలి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో యం. యస్. రాజు టిడిపి నేతలతో బైఠాయించారు. చుట్టుముట్టిన పోలీస్ అధికారులతో తనదైన శైలిలో మాట్లాడారు. ఈ వైసిపి నేతల్ని 24 గంటల్లో అరెస్ట్ చేస్తామని హామీ ఇస్తేనే ఇక్కడి నుంచి కదిలేది లేదని ఖరాఖండిగా తేల్చి చెబుతూ బైఠాయించారు. కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కండే శ్రీనివాసులు నచ్చచెప్పారు. అరెస్ట్ చేస్తామని, చట్టం తన పని తాను చేస్తుందని ఆయన తెలిపారు. పోలీసులపైన తమకు లేదని యం. యస్. రాజు తెలిపారు. సూసైడ్ నోట్‌లో రాసిన వ్యక్తులపై కేసులు నమోదు చేశామని, త్వరలో అరెస్ట్ చేస్తామని డిఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం ముందు యం. యస్. రాజు మీడియాతో మాట్లాడారు. దళిత యువకుడు కరుణాకర్ మృతికి కారకులైన కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను 24 గంటల్లో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో వేలాది మంది దళితులతో రాష్ట్ర వ్యాప్తంగా చలో కావలి ఉద్యమాన్ని చేపడతామన్నారు. కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డిని రక్షించేందుకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ముసునూరు ప్రాంతంలో ఎందుకు పనికి రాని ఎకరా భూమి 5 లక్షలు వుంటే 50 లక్షలకు ప్రభుత్వానికి అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. అంతేకాకుండా అక్రమంగా గ్రావెల్, ఇసుక దందాలతో కోట్లు గడించారన్నారు. జగనన్న లేఅవుట్ల పేరుతో గ్రావెల్ తోలేందుకు పది కోట్లు బిల్లు చేయించుకొని ఆ గ్రావెల్‌ని వారి అక్రమ లేఅవుట్లకు తోలారన్నారు. ఈ భూదందా, గ్రావెల్ దందాలలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వాటాదారుడు కావడంతో కేతిరెడ్డిని రక్షించేందుకు పావులు కదుపుతున్నాడని దుయ్యబట్టారు. ముసునూరులో ఎన్టీఆర్ విగ్రహం మెడకు తాడు కట్టి జెసిబితో ఈ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి లాగి ధ్వంసం చేసినట్లుగా ఇతని మెడకు కూడా తాడు కట్టి ఇదే జెసిబితో లాగుతామని పత్రికల్లో రాయలేని భాషతో యం. యస్. రాజు దుయ్యబట్టారు. తమ కుల వృత్తి అయిన చర్మాలు లాగినట్లు జగదీశ్వరరెడ్డి చర్మం కూడా లాగుతామని హెచ్చరికలు చేశారు. ఈ ప్రభుత్వంలో పోలీస్ అధికారులు శిక్షించకపోయినా, తప్పించుకున్నా రానున్న మా ప్రభుత్వంలో తాట తీస్తామని హెచ్చరికలు చేశారు. నెల్లూరు జిల్లాలో దళితులపై హత్యలు, దాడులు చేస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఈ జిల్లాలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఒక ఎస్ఐ ఇటీవల దళితుడిని హత్య చేశాడన్నారు. దళితులకు ఈ రాష్ట్రంలో రక్షణ లేదన్నారు. అందువల్ల దళితులకు గన్ లైసెన్సులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు కాకి ప్రసాద్, బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, ఆత్మకూరి నాగరాజు, ఏగూరి చంద్రశేఖర్, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, ఉప్పుటూరి బాలగురుస్వామి, దేవకుమార్ మాదిగ, మైనార్టీ సెల్ రాష్ట్ర నేత ఎస్. కె. మస్తాన్, దళిత నేతలు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# దుగ్గిరాల కరుణాకర్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగస్టు 21 ప్రభాతవార్త** దళిత యువకుడు దుగ్గిరాల కరుణా కర్ మృతదేహాన్ని ఆదివారం ముసు నూరులోని ఆయన నివాసంలో కా వలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతదేహంపై పూలమాల వుంచారు. మృతుడి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, పరుసు మాల్యాద్రి, చేవూరు కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది

### పరామర్శలకు కూడా అనుమతి ఎందుకు ఇవ్వరు -బొజ్జలసుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని కనీసం పరామర్శలకు కూడా వైసిపి ప్రభుత్వం అనుమతివ్వకపోవడం సిగ్గుచేటని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కొత్త రోడ్డు జంక్షన్‌లో నారాలోకేష్‌ను అరెస్టుచేసిన నేపధ్యంలో ప్రభుత్వ ఆరాచకాలకు బలైన వారి పరామర్శలకు వైకాపా ప్రభుత్వం ఎందుకు అనుమతించట్లేదు? ఉత్తరాంధ్ర ప్రజలపై ప్రభుత్వం కక్ష్య సాధింపుని కొనసాగిస్తోందని రాజారెడ్డి రాజ్యాంగంలో



బాధితులకి అండగా నిలబడడానికి నీ పోలీసులు అనుమతులు కావాలా జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. వైకాపా సిఎం జగన్ రెడ్డి ముందు ఉన్న ముఖ్యమంత్రులు ప్రజాస్వామ్యస్ఫూరినతని మరచిచ మిమ్మల్ని అడ్డగించి ఉంటే మీరు ఓదార్పుయాత్రలు, పాదయాత్రలు చేయగలిగేవారా అని సూటిగా ప్రశ్నించి దుయ్యబట్టారు. శ్రీకాళహస్తిలో కూడా ఓ మాఫియా తయారైందని గతంలో దివంగత నేత తన తండ్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో మీడియా గొంతును కూడా నొక్కేసారన్నారు. మూడేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధిపై ఎంఎల్ఏ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారపార్టీకి తలొగ్గి ఇలాంటి చర్యలకి పాల్పడే పోలీసులు కూడా జగన్‌రెడ్డికి, వైసిపికి మాత్రమే జీవితకాల అధ్యక్షుడు అని ఈ రాష్ట్రానికిశాశ్వతముఖ్యమంత్రికాదని గుర్తు పెట్టుకోవాలని అధికారులకు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, రెడ్డివారిగురవారెడ్డి, పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త



మండలంలోని చల్లపాలెం గ్రామంలో ఎంజిఎం ఆస్పత్రి సారధ్యంలో మరియు హిందూస్తాన్ కోకకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. చల్లపాలెం గ్రామం, మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు 150మంది పాల్గొని వారి ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు సూచనలు తీసుకున్నారు. వైద్యశిబిరంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా రక్తపరీక్షలు, బిపి పరీక్షలు చేయించుకుని అనంతరం వైద్యుల సలహా మేరకు మందులు తీసుకున్నారు. వైద్యశిబిరంలో ఎంజిఎం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వివేక్ చైతన్య, డాక్టర్ గీతారాణి, డాక్టర్ అభిషేక్‌లు పాల్గొన్నారు. ఎంజిఎం ఆస్పత్రి డైరెక్టర్ గుడ్లూరుమయూర్ మాట్లాడుతూ గతంలో పలు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఇప్పుడు కోకా కోలా కంపెనీ వారి కోరిక మేరకు చల్లపాలెంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేశామని వీటిని ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపేడు వద్ద రోడ్డు ప్రమాదం : ఒకరు మృతి

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఎంపేడు వద్ద ఆదివారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందింది. ఓ వివాహ కార్యక్రమానికి హాజరై స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల ప్రాధమిక విచారణలో తేలింది. శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ వెంకటేష్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్యజిల్లా గుర్రం కొండ మండలం ఎల్లట్ల గ్రామానికి చెందిన రమేష్ (36), వెంకటగిరిలో ఓ వివాహ కార్యక్రమాలకు హాజరై తిరిగి కారులో వస్తుండగా ఎంపేడు సమీపంలో ఆగిఉన్న ట్రాక్టర్‌ను వెనుక భాగంలో డీకొంది. కారును ఆతనే డ్రైవ్ చేస్తున్నారు. నిద్ర మత్తులో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను గుర్తించకపోయి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో రమేష్ అక్కడి కక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతి చెందిన రమేష్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ వివరించారు. మృతదేహాన్ని వైద్య పరీక్ష నిమత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు టాక్టర్‌కు వెనుక రేడియం స్టిక్కర్ ఉండాలి. కానీ లేదని దాంతో ట్రాక్టర్ డ్రైవర్ తొట్టంబేడు మండలం రౌతుసూరమాలకు చెందిన రాఘవులును అదుపులో తీసుకున్నట్లు వివరించారు.

## మహా భారత ఉత్సవాలలో ఎమ్మెల్యే చెవిరెడ్డి

తిరుపతిరూరల్, ఆగస్టు21 ప్రభాతవార్త:



హిందువులకు పంచమ వేదంగా పరిగణించబడే భారత ఇతిహాసం, మహా భారతం అని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మహా భారతాన్ని చదివినా....నాటక ప్రదర్శనలు తిలకించిన జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. తిరుపతిరూరల్ మండలం పాతకాల్వ పంచాయతీలోని ధర్మరాజుల గుడి ఆవరణలో వేడుకగా నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాల ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అగ్నిగుండం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 18 పర్వాల మహాభారతాన్ని 18 రోజుల పాటు ఉదయం హరికథ, రాత్రి వీధి నాటకాల ద్వారా ప్రదర్శనతో సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం హరిదాసుని సత్కరించి, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి తిరుపతి రహదారిలోని లాంకో సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏర్పేడు మండలం ఆమందూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త ప్రసాద్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఆదుకొనుటకు భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు, సర్పంచ్ గుణశేఖర్ యాదవ్ తదితరులున్నారు.

## అలరించిన అమృత నృత్యం

తిరుపతి,ఆగస్టు 21ప్రభాతవార్త:



తెలుగువారి నృత్యం కూచిపూడిలోని వివిధ సంప్రదాయాలలో పలు కీర్తనలకు కుమారి తుంగా అమృత చేసిన నృత్యసంగీతం అభిమానులను ఎంతగానో అలరించింది. ఆదివారం రాత్రి మహతి ఆడిటోరియంలో జరిగిన కుమారి తుంగా అమృత కూచిపూడి రంగప్రవేశం కార్యక్రమం గణేశస్తోత్రంతో మొదలైంది. పుష్పాంజలి, ప్రణవకం, నటేషకౌత్వం, దరువు రుక్మిణీ ప్రవేశం ,నీలమేఘ తరంగం, శ్రీకృష్ణ శబ్దం అన్నమయ్యకృతి జావళి...తిల్లానాతో ముగిసింది. ఆద్యంతం కూచిపూడి రంగప్రవేశం అమృత అభినయం సభికులను విశేషంగాఆకట్టుకుంది. పులకించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పసుమర్తి రత్తయ్యశర్మ, డాక్టర్ అలేఖ్య పుంజాలి, కొరియోగ్రాఫర్ తరుణ్ మాస్టర్‌లతోబాటు ప్రముఖులు హాజరయ్యారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.2లక్షల విరాళం

శ్రీకాళహస్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విరాళంగా హైదరాబాదుకు చెందిన ఆర్.లక్ష్మినారాయణ రూ.2లక్షలు విరాళాన్ని ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరుతారకశ్రీనివాసులుకు అందించారు. ఈసందర్భంగా దాతలకు స్వామిఅమ్మవార్ల ప్రత్యేకదర్శనం చేయించడంతో పాటు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఎఈవో ఎస్‌ఆర్.కృష్ణారెడ్డి, పాలమండలి ప్రత్యేక ఆహ్వానితులు పవన్‌కుమార్, మరియు సెన్నీరుకుప్పంశేఖర్, కంఠాఉదయ్‌కుమార్, బాల, ముని తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఒక్కటే నత్తనడక

– పునాదులకే పరిమితమైన కృష్ణజిమ్మాపురం రైతు భరోసా భవన నిర్మాణం

పాలసముద్రం, ఆగస్టు 21 ప్రభాతవార్త:



పాలసముద్రం మండల పరిధిలో మొత్తం 9 రైతు భరోసా కేంద్రాలు మంజూరు అయితే అందులో ఒక్క కృష్ణజిమ్మాపురం గ్రామ సచివాల యం పరిధిలో మంజూరైన రైతు భరోసా కేంద్రం పనులు మాత్రం నత్తనడకగా నడుస్తున్నాయి. మండలంలో మంజూరైన మిగిలిన రైతు భరోసా కేంద్రాల నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావస్తుండగా కృష్ణజిమ్మాపుం రైతు భరోసా కేంద్ర నిర్మాణం మాత్రం బాలరిష్టాలు దాటి ముందడుగు వేయని పరిస్థితి నెలకొంది. రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు నిధులు పుష్కలంగా విడుదల అవుతున్నప్పటికీ ఇక్కడ మాత్రం అధికార పార్టీ నాయకులు నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ముందుకు రావడం లేదు. పాలసముద్రం మండలానికి ఎంపిపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్‌లోనే కృష్ణజిమ్మాపురం సచివాలయం వుంది. ఎంపిపి ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్‌లో జరిగే అభివృద్ధి పనులు ఇతర సెగ్మెంట్‌లకు ఆదర్శవంతంగా వుండాల్సి వుండగా పాలసముద్రం మండలంలో అందుకు విరుద్ధంగా నడుస్తోంది. అధికారులు సైతం ఇక్కడ రైతు భరోసా కేంద్ర నిర్మాణ పనులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడి రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేస్తారని ఆశిద్దాం.

## బోనుపల్లి గ్రామంలో తెదేపా ఇన్‌ఛార్జి సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, ఆగస్టు 21 ప్రభాతవార్త



బోనుపల్లి గ్రామానికి చెందిన సుబ్రమణ్యం సుజాత దంపతుల కుమారుడు మహేష్‌పుష్పల వివాహం జరిగింది. నూతన దంపతులను అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులునాయుడు , మునిలక్ష్మి దంపతుల కుమారుడు మనోహర్, కృష్ణవేణిలకు వివాహ కార్యక్రమానికి హాజరై రెండు కుటుంబాల నూతన దంపతులను సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం గాలిమాధవనాయుడు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న ఆయన ఇంటికి వెళ్ళి ఆయన్ను పరామర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ దావులూరు రామానాయుడు ఇంట్లో తేనీటి విందుకు హాజరయ్యారు. కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ చెంచయ్యానాయుడు,బాలాజీ,పోలూరుశ్రీనివాసులురెడ్డి,దుర్గాప్రసాద్, రమేష్, రాజేంద్ర, రామానాయుడు, గిరి, ఉమాపతి, బత్తెయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు బొల్లినేని ఆశీర్వచనాలు

తొట్టంబేడు, ఆగస్టు 21 ప్రభాతవార్త



బోనుపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలను హాజరై నూతన వధూవరులను మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు దంపతులు ఆశీర్వదించారు. మండలంలోని బోనుపల్లి గ్రామానికి చెందిన మండలశ్రీనివాసులునాయుడు మునిలక్ష్మిల కుమారుడు మునిశేఖర్ వివాహ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి జ్ఞాపికలను అందించారు. ఈసందర్భంగా జగన్నాథంనాయుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గుండాలకోనలో శ్రీ విద్యానికేతన్ విద్యార్థి మృతి

ఈత కోసం వెళ్ళి మృత్యువాత పడిన విద్యార్థి

చంద్రగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రంగంపేట వద్ద గల శ్రీ విద్యానికేతన్‌లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న వి.నవీన్ (18) గుండాలకోన వాలువలో మునిగి మృతి చెందాడు. వైఎస్ఆర్ కడప జిల్లా, కొండూరుకు చెందిన నవీన్ శ్రీవిద్యానికేతన్‌లో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో సహచర విద్యార్థులతో కలిసి శ్రీవిద్యానికేతన్ సమీప అటవీ ప్రాంతంలోని రాగిమాను గుంట వద్ద గల గుండాలకోన కాలువలో ఈతకు వెళ్ళినట్లు తెలిసింది. అయితే నవీన్‌కు ఈత రాకపోవడంతో కాలులో కొంత దూరం వెళ్ళి మునిగిపోయి మృతి చెందినట్లు సమాచారం. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ళ సహాయంతో మృతదేహాన్ని వెళికితీశారు. మరింత సమాచారం పోలీసు విచారణలో తెలియాల్సి వుంది.

## లోకేష్ పర్యటన అంటే జగన్‌రెడ్డికి ఎందుకు ఉలికిపాటు?

-చక్రాల.ఉష

.శ్రీకాళహస్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త



లోకేష్ పర్యటన అంటే జగన్‌రెడ్డికి ఎందుకు ఉలికిపాటని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు చక్రాల.ఉష అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కొత్త రోడ్డు జంక్షన్‌లో నారాలోకేష్‌ను అరెస్టుచేసిన నేపధ్యంలో ఆమె స్పందించారు. సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి రాజ్యాంగం హక్కు కల్పించిందని పరామర్శలు, విచారింపులు, రాష్ట్రంలో తిరిగే హక్కు ఎవరికైనా ఉందని జగన్‌రెడ్డి పోలీస్‌యంత్రాంగం మీచేతుల్లో ఉందని ఇష్టానుసారంగా నచ్చినట్లు తెలుగుదేశంనాయకులంతా బతకాలని చెబితే వినడానికి మీ అబ్బ జాగీర్ ఏమీ కాదంటూ ఘాటుగా విమర్శచేశారు. నారాలోకేష్ అప్రజాస్వామికం పరామర్శకు వెళ్ళిన వారిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. నారాలోకేష్‌ను అరెస్టు చేయడం జగన్‌రెడ్డి పిరికితనానికి, భయానికి నిదర్శనం అన్నారు. ఒకప్పుడు నారాలోకేష్‌ను విమర్శించిన జగన్ ఇప్పుడు లోకేష్ బయటకు వస్తున్నారంటేనే తాడేపల్లిలో జగన్‌కు చలిజ్వరం వస్తోందని దుయ్యబట్టారు. ఇందుకు వైకాపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.

## రాస్ అనేది రాజగోపాల నాయుడు కలల పంట

– రాష్ట్ర మాజీ మంత్రి గల్లా అరుణకుమారి స్పష్టీకరణ

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త :

రాస్ అనేది రాజగోపాల నాయుడు కలల పంట అని రాష్ట్ర మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మునిరత్నం అంటే నాకు చాలా గౌరవం ఉందని, వారు తప్పకుండా రాస్‌కు ఎనలేని సేవలందించారరని అందులో సందేహం లేదన్నారు. కానీ రాయలసీమ సేవా సమితి వ్యవస్థాపకులు, ఫౌండర్ అది ముమ్మాటికీ రాజగోపాల నాయుడేనని తెలిపారు. పార్లమెంటరీ అయిన తర్వాత ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించలేక పోతున్నానన్న కారణంతో 1981, జనవరి 23న రాయలసీమ సేవా సమితి అని పేరు పెట్టి ఒక కమిటి వేశారు. అందులో అధ్యక్షులుగా రాజగోపాల్‌నాయుడు, ఉపాధ్యక్షులు కడప పార్లమెంట్ సభ్యులు కందుల ఓబులరెడ్డి, అలాగే మునిరత్నం ప్రధాన కార్యదర్శిగా నియమించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తర్వాత ఈ రాస్‌కు నిధులు సాధించడంలోను, ప్రాజెక్టులను తయారు చేయడంలోనూ మొత్తం కృషి రాజగోపాల్‌నాయుడుదేనన్నారు. మునిరత్నం నాయుడు కేవలం కార్య నిర్వాహకులు మాత్రమే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని, రాజగోపాల్ నాయుడు రాస్ అభివృద్ధికి చేసిన కృషిని భావితరాలకు గుర్తు చేయాలన్న ఉద్దేశ్యంతో చెప్పడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సీతాలమ్మ అమ్మవారికి పొంగళ్లు, పూజలు

కేవీబీ పురం, ఆగస్టు 21 ప్రభాతవార్త:



మండలంలోని ఆరె గ్రామ పంచాయతీలో వెలసిన బంగారమ్మ దేవాలయంలో మండల ఆటోల యూని యన్, ఆటో యజమానులు అందరూ కలసి అమ్మవారికి పొంగళ్లు పెట్టి జంతు బలులు ఇచ్చి పూజలు చేశారు. మండలంలోని 65 మంది ఆటో వాళ్ళ అభిమానులు కలసి ప్రతి సంవత్సరం కృపా కటాక్షాలకు అందిస్తామని ఆటో యజమానులు తెలిపారు. వారి కృపా కటాక్షం వల్ల మేమందరం మా కుటుంబాలు శాంతియుతంగా బంగారు తల్లి మా కుటుంబాలకు రక్షణ అని ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, సురేష్‌లు మొక్కుకున్నారు. అలాగే 500 మందికి అన్నదానం చేశారు.

## నారా లోకేష్ అరెస్టు అప్రజాస్వామికం

వడమాలపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:

శ్రీకాకుళం జిల్లాలో నారా లోకేష్‌ను పోలీసులు అరెస్టు అప్రజాస్వామికమని చిత్తూరు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి యాళ్ళ లక్ష్మీప్రసన్న ఖండించారు. ముఖ్యమంత్రి వారి కేబినెట్ ముఠా సభ్యుడి అరాచకంతో అవస్థలకు గురైన వారిని పరామర్శించేందుకు వెళుతున్న నారా లోకేష్‌ను పోలీసులు నడిరోడ్డుపై అడ్డగించి అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య బద్ధంగా దక్కిన హక్కులను జగన్మోహన్‌రెడ్డి హరిస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాడని విమర్శించారు. నారా లోకేష్‌ను అరెస్టు చేయడం జగన్మోహన్‌రెడ్డి పిరికి తనానికి, భయానికి నిదర్శనం. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు.

## నారా లోకేష్ అరెస్ట్ అప్రజాస్వామికం

ధనంజయులుయాదవ్



విజయపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆదివారం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి చుక్కా ధనంజయులు యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. శ్రీకాకుళంలోని పలాసలో బాధిత టిడిపి కుటుంబాలను పరామర్శించడానికి వెళుతున్న లోకేష్‌తో పాటు పలువురు టిడిపి రాష్ట్ర నాయకులను పోలీసులు అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, రాష్ట్ర పోలీసులకు సిగ్గు చేటని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలని పరామర్శించడానికి వెళుతుంటే వైసిపి ప్రభుత్వానికి భయమెందుకు ప్రశ్నించారు. అలాగే వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రస్తావించడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలను ప్రజల్లోకి వెళ్లనీయకుండా పోలీసులతో అడ్డుకుంటున్నారని విమర్శించారు.

## చెరకు రైతులకు బకాయిలు చెల్లించలేదని పవన్‌కల్యాణ్‌కు ఫిర్యాదు

విజయపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

నింద్ర నేతం చెరకు కర్మాగారంలో రెండేళ్ల క్రితం చెరకు సరఫరా చేసుకుని రైతులకు బకాయిలు చెల్లించలేదని, చెరకు రైతులను ఆదుకోవాలని జిల్లా జనసేన కార్యదర్శి స్వామినాథన్ తెలిపారు. తిరుపతిలో జనవాణి కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నాటకాలు చేస్తూ రైతులను మోసం చేస్తోందని, రైతుల పక్షాన పోరాడాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విజయపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్ పివి హైస్కూలు ఆవరణలో ఆదివారం శ్రీ వేంకటేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రి తిరుపతి, కెకెసి హోమియో కాలేజీ పుత్తూరు సహకారంతో తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి పరీక్షలకు 150 మంది చేసుకున్నారని, వీరిలో ఆపరేషన్ కోసం 46 మందిని ఎంపిక చేశామని రోటరీ క్లబ్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.చలపతి తెలిపారు. హోమియోపతి వైద్యానికి 52 మంది హాజరయ్యారని తెలిపారు. కోరా షా మార్ట్ యజమానిక డాక్టర్ విజయ కంటి అపరేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరికీ కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు టెంకాయల దామోదరం, రామకృష్ణమనాయుడు, నారాయణస్వామినాయుడు, రాజేష్‌కుమార్, దత్తు, దామోదరగుప్త, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ మృతి

శ్రీకాళహస్తి,ఆగస్టు 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఇటీవల దేవాదాయశాఖ మూకుమ్మడి బదిలిల్లో శ్రీశైలంకు బదిలి అయిన ఎం.శ్రీధర్ ఆదివారం తుది శ్వాస విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న శ్రీధర్ శ్రీకాళహస్తీశ్వరాలయంలో వివిధ శాఖల్లో విధులు నిర్వహించారు. అన్నదానం, శానిటేషన్‌లలో సమర్థవంతంగా పని చేసారు. తనకు అప్పగించిన బాధ్యతలను జవాబుదారి తనంతో నిర్వహించారు. పట్టణంలోని పానగల్‌లో నివాసముంటున్న శ్రీధర్ మృతికి పలువురు సంతాపాలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఉద్యోగుల సంఘ నాయకులు తమ సంతాపాలను తెలిపారు. దేవస్థానం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రగాఢ సంతాపం తెలిపారు. బిజెపి పార్లమెంటు నాయకుడు బి.చంద్రప్ప, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరసింహామూర్తి తదితరులు తమ సంతాపాన్ని తెలిపారు.

## శ్రీకాళహస్తిలో డ్రగ్స్‌లైసెన్స్ కార్యాలయం ప్రారంభం

శ్రీకాళహస్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్క మందుల దుకాణదారుడు ఉండాలని జిల్లా అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ అధికారి కళ్యాణచక్రవర్తి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏపిసీడ్స్ వద్ద ఔషద తనిఖీ అధికార కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ రూతు, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షులు పివి.రత్నం, కార్యదర్శి నరేష్‌బాబు, ట్రెజరర్ టి.నరసింహులు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ అధికారి కళ్యాణచక్రర్తి మాట్లాడుతూ శివయ్య సన్నిధిలో డ్రగ్ లైసెన్స్ కార్యాలయం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే జిల్లా విభజన తర్వాత గూడూరులో ఉన్న కార్యాలయంలో శ్రీకాళహస్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాకు సంబందించిన జోనల్ పరిధిలో ఉన్న మండలంలో జరిగే పనులను ఇక్కడి కార్యాలయం నుంచే చేయించుకోవచ్చున్నారు. అలాగే అన్ని మెడికల్ దుకాణాల యజమానులు ప్రభుత్వం సూచించిన సూచనలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే సేవా కార్యక్రమాలను కూడా చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ అధికారి కళ్యాణచక్రవర్తిని దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నంద(నరసింహులు), కార్యదర్శి మునిరెడ్డి, ట్రెజరర్ చిన్నారావు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో పెరుగుతున్న భక్తులు

శ్రీకాళహస్తి,ఆగస్టు 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల సంఖ్య స్వల్పంగా పెరిగింది. ఆదివారం ఉదయం నుంచి భక్తుల తాకిడి పెరిగింది. అంతేకాక రాహుకేతుదోష నివారణ పూజలుకూడా పెరిగాయి. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు ఆదివారం సాయంత్రానికి 21వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించుటకు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షించారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తులకుఎలాంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకున్నారు. ఆయన ఉదయం నుంచి రాహుకేతుదోష నివారణ పూజల మండపాల్లో తరచూ ఆకస్మిక తనిఖీ లు చేస్తూ పూజారులు భక్తుల్ని ఇబ్బంది పెడుతున్నారా? కాసులు వసూలు చేస్తున్నారా? అని పరిశీలించారు. ఆలయం వద్ద కట్టడి చేయటంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శనాలకు



తీసుకెళ్ళారు. ఎవ్వరిని టిక్కెట్లు లేకుండా అనుమతించవద్దని గేట్ల వద్ద ఉత్తర్వులు జారి చేసారు. దర్శనం టిక్కెట్లుకు సంబంధించి రూ.200 ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 669 రూ.50ల ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు 2090 రాహుకేతుదోష నివారణ పూజల్లో రూ.,500ల టిక్కెట్లుద్వారా 2203 రూ.750టిక్కెట్లు ద్వారా 783, రూ.,1500 టిక్కెట్లు ద్వారా 168, రూ.2500 టిక్కెట్లు ద్వారా 190, రూ.5వవేల టిక్కెట్లు ద్వారా 56 పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలను పరిశీలిస్తే 62 అభిషేకాలను అనుమతించారు. అలాగే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 13 శనీశ్వరాభిషేకాలు 10జరిగినట్లు సమాచారం. అందించారు. ఇక విఐపిలు కూడా గణనీయంగా ఉంది. గోపూజలు 207 జరిగినట్లు దేవస్థానం జారి చేసిన ప్రకటనల్లో పేర్కొన్నారు.

***జనమే జనం . . .***

శ్రీకాళహస్తి పట్టణం ఆదివారం జనం సందడితో కిట కిటలాడింది. ఓ వైపు వారాంతపు సెలవుల జనం ఆలయానికి రాగా మరో వైపు పెళ్ళిళ్ళసీజన్‌లో ఈ ఏడాదికి చివరి మూహూర్తాలు కావటతో జనం విపరీతంగా కనబడ్డారు. ఎటు చూసినా జనం జనం అన్నట్లు మారింది. పలుమార్లు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గింది.

## భూమి పూజచేసిన ఎమ్మెల్యే ప్రసన్న



**బుచ్చి ఆగష్టు 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం గాంధీనగర్‌లోని శ్రీభూమి స్కిల్ అపార్ట్‌మెంట్‌కి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,నగర మున్సి ఫల్ చైరపర్సన్ మోర్ల సుప్రజ,డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు,డిఎల్‌డిఎ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రరెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీని వా సులురెడ్డి భూమి పూజ చేశారు.ఈకార్య క్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నా యుడు,లక్ష్మీకాంతమ్మ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.మోర్ల మురళీ,చీర్ల ప్రసాద్ యా దవ్,వెంకటరమణారెడ్డిలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మేనకూరు సీతారామిరెడ్డి, కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్లు తిరువాయిపాటి నందకుమార్, తిరుమూరు సుప్రజ,ఆములూరు విమల,తిరుమూరు సుప్రజ,శ్రీశైలం శశిశేఖర్ శర్మ,కౌన్సిలర్లు బిట్రగుంట ప్రమీలమ్మ,శ్రీదేవి, రాచూరు సత్యనారాయణ,మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,డాక్టర్ అల్లా బక్ష,ఇన్నమూరి నరసింహరావు,కోడూరు మధుసూదన్‌రెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్ష,శ్రీకాంత్‌రెడ్డి, వైసిపి నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గోన్నారు.

## జగదేవిపేటలో ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభం

**ఇందుకూరుపేట ఆగష్టు 21 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు తిక్కవరపు రామచంద్రారెడ్డి,దేవసేనమ్మ జ్ఞాపకార్ధం తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి దీప్తి,శంకరనేత్రలయ కంటి వైద్య శాల చెన్నై సంయుక్త ఉచిత కంటి వైద్యశిబిరం ని వైసిపి మండల పార్టీ కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, తిక్కవరపు శ్రీదర్‌రెడ్డి,డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్,బిజెపి నాయకులు సురేంద్రరెడ్డి,బట్టేపాటి నరేంద్రరెడ్డి,కార్తిక్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి ప్రారంబించారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ షబ్బీర్,దిల్‌షాద్,అధికారప్రతినిధి దండిగుంట మహేష్‌నాయుడు పాల్గోన్నారు.ఉదయం నుండి ప్రజలు బార్లు తీరారు.ఈకార్యక్రమం 21 ఆదివారం నుండి 27 శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కంటి చికిత్సను నూతన పద్దతిలో చేయనున్నట్లు తెలిపారు.ఈ చికిత్సకు ఎటువంటి నగదు చెల్లించనవసరం లేదు. చికిత్సకు వచ్చువారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకొని రావాలెను.వర్షం వచ్చిన కంటి చికిత్స చేయనున్నట్లు తెలిపారు.కంటి అద్దాలు,మందులు,ఐఎల్ లెన్స్ ఉచితంగా పంపీణి చేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇదోఒక అద్బుత కార్యక్రమం అని అతిధులు కొనియాడారు.

## వైభవంగా సామూహిక లక్ష కుంకుమార్చన



**కోవూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఆదివారం బ్రాహ్మణ జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకు మార్చన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా రుత్వికులు సామూహిక లక్ష కుంకుమార్చన యొక్క ప్రాముఖ్యతను మహిళా భక్తులకు వివరించారు. అనంతరం అన్నప్రాసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు.

## ఘనంగా పీర్ల ఊరేగింపు



**కోవూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కోవూరులోని నేతాజీ నగర్ ప్రాంతంలో ఘురన్ షా అవులి దర్గాలో ఆదివారం పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో పీర్ల ఊరేగింపును సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతులకు ఆదుకునేలా చట్టాలు రావాలి



**కోవూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా వారిని ఆదుకునేలా చట్టాలు రావాల్సిన అవసరం ఉందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంగయ్యపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కోవూరులో ఆయన మాట్లాడుతూ గతంలో డెల్టా రైతాంగానికి కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడి వారిని అభివృద్ధి పయనించేలా సహకరించిందన్నారు. 1974 వ సంవత్సరంలో కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో రైతుల భాగస్వామ్యంతో ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 15 రూపంలో ఫ్యాక్టరీని మూసివేయాలని నిర్ణయించడం దారుణమన్నారు. కనీసం వాటాదారులైన రైతుల అభిప్రాయాలు సేకరణ చేయకుండా విలువైన ఆస్తులు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధం కావడం దారుణమన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా ఈ ఫ్యాక్టరీలోని ఇంజనీరింగ్ సామాన్లను, పరికరాలను, ఇతర ఫాక్యరీలకు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమిని అమ్మకం చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం రైతాంగం వరి పంట గిట్టుబాటు కాక చెరుకు సాగుపై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో మరలా పునర్నిర్మించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్‌కే బాబు, శేషయ్య, శ్రీనివాసులు, సుబ్బారావు, బుజ్జయ్య, విజయ్‌కుమార్, గోవర్ధన్, భాస్కర్, సురేష్, శ్రీనివాసులు, ఖాలేషా, నజీర్ తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రసన్న

**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన విన్నకోట శ్రీనివాసరావు కుమార్తె మౌనిక -నిఖేష్ దంపతుల వివాహానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరం జన్ బాబురెడ్డి, పడుగుపాడు సొసైటి చైర్మన్ మల్లి కార్జున్‌రెడ్డి,మండల పరిషత్‌ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, నేతలు వాసు, కె. ప్రసాద్, తదితరులు ఉన్నారు.



## 24గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటా



నెల్లూరురూరల్, ఆగష్టు21 ప్రభాతవార్త 24గంటలపాటూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్‌లో రెండవ విడత గడపగడపకూ – మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం 31వడివిజన్ స్థానిక టైలర్స్‌కాలని, శివాజికాలనిలలో నిర్వహించారు. స్థానిక ప్రజలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్ పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయమని వివరించారు. అర్హులందరికీ రూరల్ పరిధిలో సంక్షేమ పథకాలు అందాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో జోడించి రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సమన్వ యంతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసు కురావాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రూరల్ ప్రగతికి బాటలు వేస్తున్నా మన్నారు. డివిజన్‌లో సంక్షేమం అమలును సమీక్షించారు. స్థానిక కార్పోరేటర్ బత్తల మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బత్తల కృ ష్ణ, వైకాపా నాయకులు కూకటి హరిబాబు, యానాదయ్య, హరిశ్చంద్రారెడ్డి, సుధాకరరెడ్డి తది తర నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగం బ్యారేజ వద్ద మేకపాటి గౌతంరెడ్డి విగ్రహం ఏర్పాటు



**సంగం ఆగష్టు 21 ప్రభాతవార్త** సంగం బ్యారేజి వద్ద మాజీ మంత్రి దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా దానిని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి,ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పరిశీలించారు. పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతు ఈనెల 30న సంగం బ్యారేజి ప్రారంభానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను నియోజకవర్గ ప్రజలు జ య ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బ్యారేజిని ప్రారంబించిన తరువాత సిఎం గురుకుల పాఠశాల సమీపంలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, ఈఈ అనీల్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి,జడ్‌పిటిసి రావూల లక్ష్మీ,రావూల ప్రసాద్‌గౌడ్ , కంఠాబత్తిన రఘునాదరెడ్డి,కర్నాటి రవీంద్రరెడ్డి, కోట కరుణాకర్‌రెడ్డి,సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి,సూరా శ్రీనివాసులురెడ్డి,బాల చంద్రరెడ్డి,ముడి మల్లికార్జునరెడ్డి పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## ప్రజల హక్కులను కాలరాస్తున్న పోలీసులు

**నెల్లూరు ఆగస్టు 21, ప్రభాతవార్త-వైద్యం** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కులని కూడా పోలీసులు కాలరాస్తున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్యకర్తలను పార్టీకి సంబంధించిన వారు ఏవరైనా మరణిస్తె వారిని పరామర్శించేందుకు వెళ్ళేవారిని కూడా అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. భారతదేశంలో ఉన్న పౌరులందరికి రాజ్యాంగంలో ప్రాధమిక హక్కులను కల్పించిందని అయితే ఈ రాష్ట్రంలో మాత్రం అధికార పార్టీ చేతిలో పోలీసులు కీలుబొమ్మలుగా మారిపోయారని మండిపడ్డారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో ఉన్న తమపార్టీ కార్యకర్తను పరామర్శించడానికి పలాసకు వెళుతున్న నారా.లోకేష్‌ని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ నాయకుడిగా తమ పార్టీ కార్యకర్తను పరామర్శించే హక్కు కూడా లేదాని చేజర్ల ప్రశ్నించాడు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఈ విధంగా ఉంటే జగన్ ఓదార్పు యాత్ర, పాదయాత్ర చేసి ఉండేవారాన్నారు. లోకేష్‌కి జనంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక జగన్ పోలీసులను అడ్డుపెట్టుకుని లోకేష్‌ని జనంలోకి పోకుండా ఆపాలనుకుంటున్నాడన్నారు. ఏపీలో పోలీసులకు దేశంలోనే ఒక ప్రత్యేక గౌరవం ఉండేదని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పోలీసుల ప్రతిష్ట దిగజారిపోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న పోలీసు అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు శంఖుస్ధాపన అబద్ధం..అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు ఆగస్టు 21, ప్రభాతవార్త-వైద్యం** గణేష్ నిమజ్జనం కోసం 20 మీటర్ల రోడ్డును శంఖుస్థాపన చేసి నిమజ్జన ఘాట్ అంటూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అబద్ధపు మాటలు చెపుతున్నాడని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తాడు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డును ఆదివారం అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి .శ్రీనివాసులురెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకపక్క ఇరుకళల అమ్మవారి గుడి పక్క దర్గా, మరోపక్క నరసింహస్వామి కొండ మధ్యలో వాటర్‌బాడీతో కలిగిన అద్భుతమైన ప్రదేశం నెక్లెస్‌రోడ్ అన్నారు. నగరవాసులకు పర్యాటక కేంద్రాలు తక్కువ అని, ఒక మంచి పర్యాటక కేంద్రం రూపొందించాలనే ఆలోచనతో సీఎం చంద్రబాబునాయుడు, మేయర్‌గా తాను, నుడా చైర్మన్‌గా శ్రీనివాసులురెడ్డిలు కలిసి ఈ ప్రాంతాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దామని వెల్లడించారు. మా పాలన సమయం పూర్తి అయిపోవడంతో నెక్లెస్‌రోడ్డును పూర్తి చేయలేకపోయామని తెలిపారు. పాలన సమయం లేకపోయినా ఏదైనా పని ఆగినప్పుడు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వాటిని పూర్తి చేయాలని తెలిపారు. రూ.30కోట్లతో శాంక్షన్ చేసి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ రోడ్‌ను పూర్తి చేయకపోగా ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్ అన్న పేరును కూడా తొలగించారని మండిపడ్డారు. ఎన్టీఆర్ విగ్రహం కొంచెం వాలి ఉందని రోడ్డు కుంగి ఉందని ఇక్కడ రోడ్డుకు ఒక పక్క రివిట్‌మెంటు చేయాలని రివిట్‌మెంటు చేయకపోవడం వల్లే రోడ్డు కుంగిందన్నారు. వైసీపీ ఏర్పడి మూడున్నరేళ్ళు అవుతున్నా ఇప్పటి వరకు రివిట్‌మెంటు చేయ్యకపోవడంతో ఎలాంటి బండైనా కుంగిపోతుందని వివరించారు. వెంటనే రివిట్‌మెంటు చేసి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్, అధికారులతో మాట్లాడి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలో చూసి ప్రదేశాన్ని మార్చి ఇక్కడే ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూ.1000కోట్లు శ్రీధర్‌రెడ్డి ఎందుకు ఇన్ని డ్రామాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నావ్ అని అబ్దుల్ ప్రశ్నించాడు. దేవుడు భక్తిపోయి నేనెంత పెద్ద విగ్రహం పెట్టాను, నువ్వు ఎంత విగ్రహం పెట్టావు అన్న పోటీతత్వం ఎక్కువ అయిపోయిందని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ని పక్కన పెట్టి మట్టి వినాయకులను వాడుదామని దేవుడు ఆ ప్రకృతిలోనే కలిసిపోవాలని వివరించారు. మట్టి వినాయకులను వాడమని అందరికిచెప్పాల్సిందిపోయి 20 మీటర్లు రోడ్డు వేసి ఏదో వాళ్ళ నాయన డబ్బులతో కట్టినట్లు ఫోటోలు వేసుకున్నారని దుయ్యబట్టారు. కనీసం అణగారిన వర్గానికి చెందని మేయర్‌కు గౌరవం ఇవ్వడం లేదన్నారు. శ్రీధర్‌రెడ్డి ప్రజలను పక్కదారి పట్టిస్తూ డ్రామా ఆర్టిస్ట్‌గా మారిపోయాడని మండిపడ్డారు. రాజానాయుడు, సాబిర్‌ఖాన్, కె.గంగాధర్, పూడి.ఆనంద్‌బాబు, ఏంసీ.సుబ్ర మణ్యం, బాణపల్లి. శశిధర్, ఎన్.బాలకృష్ణ, వి.విజయ్‌కుమార్, ఏ.రాజేష్, కువ్వారపు.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ ఆత్మహత్యకు బాధ్యులను వెంటనే శిక్షించాలి

**ఉలవపాడు రూరల్, ఆగష్టు 21, ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరులో చెరువులో చేపల పెంపకం ఆధారంగా జీవిస్తున్న దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారుకులైన శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు, వైసీపీ నాయకులుకేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్, మం డల సెక్రటరీ సుదర్శ శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షులు తొట్టెంపూడి మాల్యాద్రి, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అంచుపోగు వాసు, ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు.

## నేడు తిమ్మారెడ్డిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

**లింగసముద్రం, ఆగష్టు 21,ప్రభాతవార్త** మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో నేడు సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని సంబంధిత శాఖల రికార్డులను కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు.




## వాకర్స్ అసోసియేషన్‌కు తమ సహకారాన్ని ఎల్లప్పుడు అందిస్తా



**బిట్రగుంట,ఆగస్టు21,ప్రభాతవార్త:** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్‌కు ప్రణాలికా బద్దంగా చేపట్టే ఎలాంటి కార్యక్రమాలకైనా తమ వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని ప్రవాసాంధ్రుడు అమరా బచ్చు చరిటబుల్ ట్రస్టు చైర్మన్ కృష్ణకుమార్ బచ్చు వెల్లడించారు.బిట్రగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్ గ్రౌండులో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ అనంద్ సాగర్‌తోకలసి వాకర్స్ అసోసియేషన్ చేపడుతున్న సేవాకార్యక్రమాలను గురించి ఆయన తెలుసుకున్నాడు.ప్రణాలికా బద్దంగా ఏదైనా కార్యక్రమాలు చేపట్టాలంటే ట్రస్టు తరపున తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు.వాకర్స్ అసోసియేషన్ ఒక క్రమపద్దతిలో సభ్యులంతా ఐక్యంగా చేపడుతున్న కార్యక్రమాల్ని ఆయన ప్రశంశించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ సాగర్ సభ్యులందరిని పేరుపేరునా పరిచయంచేశారు.అసోషియేషన్ అధ్యక్షుడు నూకసాని.శ్రీనివాసులు,ప్రదానకార్యదర్శి ఎన్.సత్యన్నారాయణ చార్యులు డాక్టర్ చంద్రశేఖర్ తదితరు లు పాల్గొన్నారు.

## నేడు ఎం.ఎల్.ఎ రాక

**బిట్రగుంట,ఆగస్టు21,ప్రభాతవార్త:** బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీలోని కడనూతల గ్రామంలో ఈనెల 22వతేదీన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొనంటారని మండల వై.సి.పి కన్వీనర్ మద్దిబోయిన.వీరరఘుయాదవ్ తెలిపాడు.కావున మండలంలోని ప్రజాప్రతినిదులు,పార్టీ శ్రేణులు ఈకార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## వడ్డెర కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ రేవతిపై దాడి అమానుషం



**నెల్లూరుటౌన్,ఆగస్టు 21 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ దేవుళ్ల రేవతిపై అధికారపార్టీకి చెందిన వ్యక్తులు దాడులు చేయడం అమానుషమని నెల్లూరు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఖండించింది.స్ధానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓ.సి.సి.ఐ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు,వడ్డెర సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు గుంజి మహేష్,మాట్లాడుతూ దాచేపల్లి మండలం నడికుడి గ్రామంలో అగ్రవర్ణానికి చెందిన ఎం.రమేష్‌రెడి అతని అనుచరులు వడ్డెర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రేవతిని అవమానించి దాడి చేయటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.వడ్డెర క్వారీలో అగ్రవర్ణాల పెత్తనాన్ని గుంజి మహేష్ ప్రశ్నించారన్నారు.వడ్డెర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఘటనకు కారకులైన వ్యక్తులపై కేసు నమోదు చేయాలన్నారు.ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఈఘటనపై స్పందించాలన్నారు.సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందులు ఎంతటి వారైనా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు .రాష్ట్రంలో ఉన్న 40లక్షల మంది వడ్డెరలు ఉన్నారని అగ్రవర్ణాలు వడ్డెరలపై పెత్తనం చేయాలని చూస్తే సహించేదిలేదన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక విధంగా వచ్చిన తరువాత ఒక విధంగా వ్యవహరించడం సరికాదన్నారు.మహిళ అని కూడా చూడకుండా అత్యంత ఆటవీకంగా దాడి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నిస్తు తమ కుల ఆడపడుచుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.దేశంలోని ఐదు రాష్ట్రాల్లోను వడ్డెరలు ఎస్సీ జాబితాలో ఉన్నారని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రతం బి.సి-ఏలో ఉన్నామని దీంతో తాము తీవ్రంగా అన్ని రంగాల్లో నష్టపోతున్నామ న్నారు .రాష్ట్రంలోని క్వారీల్లో 20శాతం వడ్డెరలకు కేటాయిస్తూ ప్రభుత్వం జి.ఓ కూడా విడుదల చేసిందని ఐతే నామ మాత్రేనని అన్నారు.దశాబ్ధాలుగా తాము మోస పోతూనే ఉన్నామన్నారు.వడ్డెరలకు ఏప్రభుత్వం కూడా న్యాయం చేయడం లేదని అధికారపార్టీ నాయకులై అధికారపార్టీ మహిళనేతపై దాడి చేయడం అమానుషమన్నారు.ఈసమావేశంలో వడ్డెర సంఘం నాయకులు వల్లెపు వెంకటేశ్వర్లు,గుంజి నరసింహారావు,గుంజి నరేష్,ఉప్పు భాస్కర్,గుంజి నరేష్,ఉప్పు భాస్కర్,గుంజి వెంకటరాజు, ఉప్పు చెంచురామయ్య,వల్లెపు వెంకటాద్రి,గుంజి సుధాకర్,గుంజి మనోహార ,బండి ప్రసాద్, ఆళ్లకుంట పెంచలయ్య,గుంజి నరసింహులు,మల్లె రవి,పల్లెపు రాఘవులు,యనమల శంకరయ్య,మల్లి రాజా,రాపూరు వెంకయ్య తదితరులు పాల్గోన్నారు.

## వేడుకగా పోలేరమ్మతల్లి విగ్రహ జలాదివాసం

జలదంకి,ఆగస్టు21,ప్రభాతవార్త: అమ్మలగన్న అమ్మ గ్రామ దేవత పోలేరమ్మతల్లి విగ్రహప్రతిస్టా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు జలాదివాసం వేడుకగా జరిగింది.జలదంకి పంచాయతీ పరిదిలోని కమ్మవారిపాళెంలో గత రెండురోజుల నుంచి ఈఆద్యాత్మిక కార్యక్రమం భక్తిశ్రద్దలతో నిర్వహిస్తున్నా రు.ఆది వారం ఉదయం నుంచి కంకణాలు ధరించిన భక్తబృందంఏర్పాటుచేసిన హోమంవద్ద మాతృకపూజ,మృత్తిక దేవతారాధన,పరివారదేవతల కొలుపు వంటివి శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం జలాలనుంచి పోలే రమ్మ,శీతాలమ్మ తల్లుల విగ్రహాలనువెలికి తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా పలువురు గణాసారులు పూనకాలతో ఊగిపోయారు.వారికి పసుపునీళ్ళు,నిమ్మకాయలు సేవింపజేసి శాంతింప జేశా రు.మేళ, తాళాలు,తప్పెట్ల చప్పుడు,బాణాసంచా పేలుళ్ళ మద్య ఈతంతు అద్యాంతం నియమ నిష్టలతో సా గింది.మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.రాత్రివేళ విగ్రహ సమూహ గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.తోమాలంకరణతో దేదీప్యమానంగా వెలుగుతున్న ఊరేగింపు వెంట భక్తులు జయజయ ద్వానాలతో అమ్మవారి నామస్మరణంతో ఆప్రాంతాన్ని మారుమ్రోగిం చారు.గ్రామంలోని ప్రతి ఇంటి ముందు నీరు వారపోసి కాయాకర్పూరం సమర్పించి భక్తులు తన్మయత్నం చెందారు.

## లోకేష్ అరెస్టను తీవ్రంగా ఖడిస్తున్నాం,, బొల్లినేని.



**కలిగిరి, ఆగష్టు21, ప్రభాతవార్త;**రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను, విద్వంసాలను ప్రశ్నించేవారిని వైసిపి అడ్డుకోవడం తీవ్రంగా ఖడిస్తున్నామని ఉదయగిరిటిడిపి ఇన్చార్జి బొల్లినేని వెంకట రామారావు ఓ ప్రకటనలో తెలిపారు.పలాసలో భూకబ్జాను వక్తిపై కక్ష సాదిం పు చర్యలను నిరిసిస్తూఅక్కడికి వెళ్తున్న లోకేష్‌బాబును పోలీసులు అక్రమ అరెస్ట్‌చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.టిడిపి నేతలు, కార్యకర్తల ఇళ్లు , ఆస్తులను విద్వంసం చేయడమే లక్ష్యంగావైసిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.పలాసలో భూకబ్జాను ప్రశ్నించిన లక్ష్మీ న్నారాయణ ఇళ్లు కూల్చివేత ప్రయత్నం ప్రశ్నించే గొంతున అణచివేయడమేనన్నారు.పరామర్శకు వెళ్లినలో కేష్‌ను అక్రమంగా అరెస్ట్‌చేయడాన్ని తీవ్రంగా ఖడిస్తున్నామన్నారు ప్రజాస్వామ్యాన్ని జగన్ స్వామ్యంగా మార్చారన్నారు. రాష్ట్రంలో కొందరుపోలీసులు జగన్‌కి పాలేరు మాదిరిగా పనిచేస్తున్నారన్నారు.జగన్ చేతులో కీలుబొమ్మల్లామారి పోలీస్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. వైసిపి నేతలుఇష్టానుసారం చేస్తమంటే ఊరుకోమని, లోకేష్‌పేరు వింటేనే వైసిపి నేతలు కలవర పడుతున్నారని బొల్లినేని ఎద్దేవా చేశారు.